క్లుప్తంగా

'ఫ్యామిలీ డాక్టర్' గ్రామీణులకు వరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మల్లీశ్వరి

బొమ్మనహాళ్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో గ్రామీణులకు వరమని బొమ్మనహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి మల్లీశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని హరేసముద్రం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు అనంతరం డెంగీ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోవర్ధన, విజయలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులను నిషేధిద్దాం


ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: పొగాకు ఉత్పత్తులను నిషేదిద్దామని రూరల్ సీఐ శ్రీనివాసులు అన్నారు. స్థానిక రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో సోమవారం జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు సుధాకర్, శివతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. పొగాకు ఉత్పత్తులు విక్రయించేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబైల్ బి.శ్రీరాములు, స్థానికులు పాల్గొన్నారు.

ఎంఈఓ బాధ్యతల స్వీకరణ

కణేకల్లు: ఎంఈఓగా పి.లక్ష్మణ్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు ఇన్‌చార్జ్ ఎంఈఓగా రాయదుర్గం జెడ్పీ బాలిక హైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్‌బాబు కొనసాగారు. కర్నూలు జిల్లా పెద్దపాడు జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పని చేస్తున్న పి.లక్ష్మణ్ణను విద్యాశాఖ అధికారులు కణేకల్లు ఎంఈఓగా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. ఇన్‌చార్జ్ ఎంఈగా పని చేసిన వెంకటేశ్‌బాబుతోపాటు కొత్తగా వచ్చిన ఎంఈఓను ఎంఈఓ-2 ఆర్.భవానీశంకర్, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.శేషారెడ్డి, సంఘం నాయకులు శివారెడ్డి, మల్లెల మోసెస్, గోపాల్‌రెడ్డి, సూర్యనారాయణ, వెంకటేశులు, సీఆర్పీ రాజేష్ సన్మానించారు.

ఘనంగా భీమలింగేశ్వరుడి బిందె సేవ


బిందె సేవ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ(విడపనకల్లు): విడపనకల్లు మండలం గడేకల్లులో వేములవాడ భీమలింగేశ్వరస్వామి ఉత్సవాల్లో రెండో రోజు సోమవారం బిందెసేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, గ్రామపెద్దల అధ్వర్యంలో ఊరుబావి నుండి మేళతాళల మధ్య పవిత్ర గంగాజలంతో ఊరేగింపు మధ్య స్వామి జీవసమాధిని, మూలవిరాట్‌ను అభిషేకించారు. అనంతరం స్వామికి మహామంగళహారతి, కుంకమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.

కాలవ అనుచరుల ఇసుక ట్రాక్టర్ల పట్టివేత


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లు

కణేకల్లు: మండలంలోని నాగేపల్లిలో టీడీపీ నేతల ఇసుకదందాకు పోలీసులు అడ్డుకట్ట వేశారు. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, మాజీ మంత్రి కాలవ అనుచరులు నాగరాజు, అనిల్, ప్రకాష్ రోజూ వేదావతి హగిరిలో ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తూ ఉరవకొండ మండలం వ్యాసాపురానికి తరలిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి వేదావతి హగిరిలో ఇసుక లోడింగ్ చేసుకుని వెళ్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఒక్కసారిగా రంగంలో దిగి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. నాగరాజు, అనిల్, ప్రకాష్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


రాయదుర్గం టౌన్: సాయి ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులతో సాయి ఆలయాలు కిటకిటలాడాయి. సాయినాథుడి ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. ఉదయం కాగడహారతి, పంచామృతాభిషేకం, సాయి వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతి, మహామంగళహారతి చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


కూడేరు: సాయినాథున్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి


ఉరవకొండ: వ్యాసమహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బెస్త సేవాసంఘం నాయకులు


బెళుగుప్ప: షిరిడీ సాయినాథుని చిత్రపటంతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు


ఉద్దేహాళ్‌లో అలంకరణలో షిరిడీ సాయిబాబా


కళ్యాణదుర్గం: అలంకరణలో మూలవిరాట్


కంబదూరు: అలంకరణలో షిర్డీసాయిబాబా


ఉరవకొండ: అలంకరణలో పూర్ణానంద స్వామి


వజ్రకరూరు: షిరిడీసాయిబాబా రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

రైతు దినోత్సవం విజయవంతం చేయండి


మాట్లాడుతున్న డీఏఓ ఉమా మహేశ్వరమ్మ

కళ్యాణదుర్గం: పట్టణంలో ఈనెల 8న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ సూచించారు. స్థానిక ఆర్‌బీకే కేంద్రంలో సోమవారం ఏపీఎంఐపీ పీడీ ఫిరోజ్ ఖాన్‌తో కలిసి ఏడీఏలు, ఏఓలు, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. డీఏఓ మాట్లాడుతూ జూలై 8న రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవం నిర్వహిస్తామన్నారు. ఏర్పాట్లలో భాగంగా వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన, సెరికల్చర్, ఏపీఎంఐపీ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా గ్రామాల్లో ఆర్‌బీకే సిబ్బంది, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది రైతులకు అందిన లబ్ధిని వివరించాలన్నారు. సీఎం సభకు రైతులు స్వచ్ఛందంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడీఏలు యల్లప్ప, రవికుమార్, వెంకటరాముడు, లక్ష్మానాయక్, ఏఓలు జగదీష్, పృథ్వీసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

'దుర్గం'లో అభివృద్ధి పరుగులు


మెలకాల్మూరు రోడ్డులో డ్రైనేజీకి భూమిపూజ చేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: పురపాలక సంఘం పరిధిలోని అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని మెలకాల్మూరు రోడ్డు లో రూ.1.70 కోట్ల వ్యయంతో తలపెట్టిన డ్రైనేజీ నిర్మాణానికి విప్ సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మెన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు పై తోట సంజీవ, డిష్ గోవిందు, శారద, వన్నూర్‌స్వామితో కలసి డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం విప్ కాపు విలేకరులతో మాట్లాడారు. ప్రజా అవసరాల నిమిత్తం అన్ని రకాల మౌలిక సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. గత టీడీపీ హయాంలో రాయదుర్గం నుంచి కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేసినా అభివృద్ధి శూన్యమన్నారు. ఆయన చేయలేక వదిలేసిన పనులన్నీ ఈ నాలుగేళ్లల్లో తాము చేసి చూపించామన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముందుచూపుతో ఏర్పాటు చేసిన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకమే పట్టణ ప్రజల దాహార్తి తీర్చడంలో కీలక భూమిక పోషిస్తోందన్నారు. ఇలాంటి పథకాన్ని టీడీపీ హయాంలో మాజీ మంత్రి కాలవ నిర్లక్ష్యం చేయడం వల్లే తరచూ పైప్‌లైన్లు మోరాయించే స్థితికి చేరాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, నిజామ్, కాంట్రాక్టర్ జీ సత్యనారాయణరెడ్డి, వార్డు ఇన్‌చార్జులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


గుమ్మఘట్ట: మారెంపల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి


కూడేరు: అరవకూరులో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

గుమ్మఘట్ట: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మారెంపల్లిలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. విప్ ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ అర్హత వుండి వివిధ కారణాల వల్ల ప్రభుత్వ పథకాలు అందకపోతే జగనన్న సురక్ష పథకంద్వారా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అట్టడుగు పేదవారికి లబ్ధి చేకూర్చాలన్నదే సీఎం జగన్ లక్ష్య మన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందకుండా పోతాయన్నారు. వైఎస్ జగన్‌ను చల్లని మనస్సుతో ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, ఎంపీపీ భవాని, ఎంపీటీసీ ఈరన్న, వడ్రహొన్నూరు ఎంపీటీసీ అరుణ్‌కుమార్, 74 ఉడేగోళం పీఏసీఎస్ అధ్యక్షుడు భీమన్న, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, దేవరెడ్లపల్లి రామిరెడ్డి, సర్పంచ్‌లు ఉమేష్, అనిల్, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు గొల్ల వెంకటేశులు, గురుస్వామి, నీలప్ప, విరుపాక్షి, మోహనరెడ్డి, మారుతి, జగదీష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అరవకూరులో సంక్షేమం పేరిట రూ.9 కోట్ల లబ్ధి

కూడేరు: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరవకూరు గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.9 కోట్ల వరకు లబ్ధి చేకూరిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం అరవకూరులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, అగ్రి అడ్వైజరీ మండల చైర్‌పర్సన్ నిర్మలమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు సుబ్బారెడ్డి, రాజన్న , పెద్దన్న, రామకృష్ణ, బైరెడ్డి రామచంద్రారెడ్డి, దేవేంద్ర, గంగాధర్, పెన్నోబులేసు, ఎర్రిస్వామి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ ఎంకేబాషా, డీటీ విశ్వనాథ్, ఏపీఎం రాజశేఖర్, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగలా చేసిన ఘనత సీఎం జగన్‌దే

టీడీపీ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తే వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసి వ్యవసాయాన్ని పండగలా మార్చేశారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి అరవకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వైఎస్సార్ ఉచిత బీమా రూ.కోట్లల్లో అందేలా చేసి రైతులకు అండగా నిలిచారన్నారు. ఈనెల 8న కళ్యాణదుర్గానికి సీఎం జగన్ వస్తున్నారని, రైతులు, ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

బెళుగుప్ప: మండలంలోని ఎన్‌హెచ్ 544 నెంబర్ జాతీయ రహదారికి ఇరువైపులాలా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను సోమవారం పోలీసులు ఏర్పాటు చేయించారు. సీఐ శేఖర్, బెళుగుప్ప ఎస్ఐ రామకృష్ణయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యమన్నారు. గుండ్లపల్లి, బ్రాహ్మణపల్లి, రమనేపల్లి, నరసాపురం గ్రామాల మీదుగా సుమారు ఏడు కిలోమీటర్ల మేర జాతీయ రహదారికి ఇరువైపులా బోర్డులను ఏర్పాటు చేయించారు.

సీఎం జగన్ పర్యటన విజయవంతం చేద్దాం

శెట్టూరు/కుందుర్పి: రైతు పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ సూచించారు. సోమవారం శెట్టూరు మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రంలో నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి తరలిరావాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంజునాథ, పార్టీ మండల కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు రామకృష్ణ, హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, ముత్యాలు, మాజీ ఎంపీపీ రామభీమప్ప, తదితరులు పాల్గొన్నారు. కుందుర్పిలో నిర్వహించిన సమావేశంలో శ్రీచరణ్, జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సింగిల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవితానికి మార్గ నిర్దేశకుడు గురువు


గురువు పక్కీరప్ప సమాధికి నివాలర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గంటౌన్: గురువు జీవితానికి మార్గ నిర్దేశకుడని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని కాపు రామచంద్రారెడ్డి శాంతినగర్‌లోని హిందూ రుద్ర భూమిలో తొలి గురువు పక్కీరప్ప సమాధికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం గురువు నివాసం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి గురువుతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ ముస్తాక్, కౌన్సిలర్లు దేవరాజు, డిష్ గోవిందు, గోవిందరాజులు, శివపుత్ర, వార్డు ఇన్‌చార్జ్‌లు దివాకర్, వైజాగ్ రవి, గంగాధర్, కృష్ణమూర్తి, పవన్‌కుమార్, ఆంజనేయులు, గురువు పక్కీరప్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కూడేరు: మండలంలోని కమ్మూరులో మంగళవారం ఉదయం 9:30 గంటలకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ చిన్న రంగారెడ్డి సోమవారం తెలిపారు. వైఎస్సార్ సీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని దేవరెడ్డిపల్లిలో మంగళవారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

'కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి'

రాయదుర్గంటౌన్: కరోనా మొదటి, రెండో దశలో ప్రజలకు సేవలందించిన అదనపు కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్మికులుగా విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు కరోనా సమయంలో పనిచేసిన 16 మంది కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

గుండెపోటుతో యువకుడి మృతి

శెట్టూరు: మండల కేంద్రానికి చెందిన పడసాలి లింగమయ్య(38) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమవారం ఉదయం లింగమయ్య ఇంటో కుటుంబసభ్యులతో కూర్చొని మాట్లాడుతున్నాడు, ఉన్నట్లుండి కిందపడి మృతిచెందాడు. అతడికి భార్య శివలింగమ్మ, ఒక కుమారుడు ఉన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

వజ్రకరూరు: మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండ్లపల్లి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. రక్తదాన శిబిరాన్ని వైస్ ఎంపీపీ జి.సుశీలారాణి, సర్పంచు మోనాలిసా ప్రారంభించారు. కార్యక్రమంలో గోపి చారి టబుల్ బ్లడ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నల్లబోతుల రాజు, వైద్యాధికారి విజయ్‌మోహన్‌రెడ్డి, బ్లడ్ సెంటర్ ప్రతినిధులు షేక్షావలి, రంజాన్, రాము, రాఘవేంద్ర తదితర లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించే దాకా పోరాటం


రాయదుర్గంటౌన్: ఎస్సీ వర్గీకరణ సాధించే దాకా పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు అన్నారు. జూలై మూడో వారంలో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతంపై సోమవారం జిల్లా, స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో పట్టణంలోని ఏపీ ఎన్జీఓ భవన్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కన్వీనర్ హరి గోపాల్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెన్నప్ప, నాయకుడు గోవిందు పాల్గొన్నారు.

కళాశాలలో అడ్మిషన్లు పెంచండి


మాట్లాడుతున్న ఉన్నత విద్యాశాఖ ఆర్‌జేడీ నాగలింగారెడ్డి

రాయదుర్గం రూరల్: కళాశాలలో అడ్మిషన్లను పెంచాలని ఉన్నత విద్యాశాఖ కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగలింగారెడ్డి సూచించారు. 74 ఉడేగోళం పరిధిలో ఉన్న కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన సోమవారం సందర్శించారు. కళాశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. గత మే నెలలో తనిఖీకి వచ్చిన సమయంలో చేసిన సూచనలపై సమీక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన బోధన, బోధనేతర సిబ్బందిని సమావేశ పరచి పలు సూచనలు చేశారు. అంతర్గత మార్కులు వేసే విషయంలో సంబంధిత అధ్యాపకులు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం కళాశాలకు తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులకు ఆయన ఫోన్ చేసి కళాశాలకు తప్పకుండా రావాలని ఆదేశించారు.

కెంచంపల్లిలో విలువల బడి ప్రారంభం



కుందుర్పి: మండలంలోని కెంచంపల్లిలో సోమవారం ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు లెనిన్‌బాబు పర్యవేక్షణలో విలువల బడి ప్రారంభించారు.మండల వ్యాప్తంగా మూడు నెలలుగా 20 గ్రామాల్లో ప్రత్యేక శిక్షకులను నియమించి ఉదయం, సాయంత్రం విలువల బడులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులతో పాటు సర్పంచ్ గంగాధర, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, పీసీ కమిటీ చైర్మన్ నాగభూషణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

ఉరవకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 5న రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలంటూ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్, సుధీర్ కోరారు. సోమవారం ఉరవకొండ ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు.

15న మండల సమావేశం

రాయదుర్గం రూరల్: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక , జిల్లా ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు హాజరు కావాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం


పైకప్పు ఏర్పాటు చేయించిన పూర్వ విద్యార్థులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1984-85 బ్యాచ్ విద్యార్థులు ఔదార్యం చాటుకున్నారు. గతంలో పాఠశాల ఎదుట జెండా సర్కిల్, వేదిక ఏర్పాటు చేయగా ప్రస్తుతం రూ.1.70 లక్షల వ్యయంతో వేదిక పైకప్పు ఏర్పాటు చేయించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని వాగ్దేవి సభా ప్రాంగణం పేరిట నామకరణం చేయించి హెచ్‌ఎం వెంకటేశ్‌బాబు, ఉపాధ్యాయులచే పైకప్పును ప్రారంభించారు. అంతకుముందు ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎద్దుల పవన్‌కుమార్, గౌని శ్రీరామిరెడ్డి, గాజుల శేఖర్, సునార్ ఇస్మాయిల్, జిలాన్‌బాషా, సత్యనారాయణరెడ్డి, తిప్పేస్వామి, రాజు, విటల్, కేకేటి నాగరాజు, విజయ్‌పవన్, రమేష్, పణి, ఇమాంసాబ్, శివశంకర్, నాగేంద్ర, సోమ నీలకంఠ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై డీఎస్పీ విచారణ

ఉరవకొండ: విడపనకల్లు మండల సాక్షి దినపత్రిక రిపోర్టర్ సుంకన్నపై జరిగిన దాడి ఘటనపై సోమవారం కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు విచారణ చేపట్టారు. విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కవరేజీ కోసం వెళ్లిన రిపోర్టర్ పై నిందితుడు రాజు కులం పేరుతో దూషిస్తు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఘటనపై బాధిత రిపోర్టర్‌ను డీఎస్పీ అడిగి వివరాలు తెలుసుకున్నారు. కులం పేరుతో దూషించడంపై అక్కడ ఉన్న ప్రత్యక్ష సాక్షులను విచారణ చేపట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ రిపోర్టర్‌పై జరిగిన దాడి కేసులో నిందితుడు రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

కళ్యాణదుర్గం: విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో సాక్షి విలేకరి సుంకన్నపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, నాయకులు చెలిమప్ప, అంకె తిప్పేస్వామి, దొణతిమ్మప్ప, మల్లయ్య, శ్రీరాములు, రఘు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.